పరిశోధనల వైపు మళ్లించేందుకే..

- ఎన్‌జీఆర్‌ఐకు తరలివచ్చిన విద్యార్థులు
- ఓపెన్ డేకు మూడు వేల మంది విద్యార్థులు హాజరు
- విద్యార్థులను పరిశోధన రంగం వైపు నడిపించడమే లక్ష్యం



ఉప్పల్ ఎన్‌జీఆర్‌ఐలో నిర్వహించిన ఓపెన్ డేకు వస్తున్న విద్యార్థులు

ఉప్పల్: సీఎస్ఐఆర్ ఎన్‌జీఆర్‌ఐ ఆధ్వర్యంలో 84 వ సీఎస్ఐఆర్ వ్యవస్థాపక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఓపెన్ డేకు వివిధ ప్రాంతాల పాఠశాలలు, కళాశాల విద్యార్థులు వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పదుల సఖ్యంలో ఎన్‌జీఆర్‌ఐ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ఎక్కడ చూసినా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు సందడే కనిపించింది.

భూపొరలను చూసి మురిసిపోయారు..

చాక్లెట్‌లా అనిపించే భూపొరలను చూసి విద్యార్థులు మురిసి పోయారు. భూమిలోని అనేక పొరలను చూపించే ప్రదర్శన ఆకట్టుకుంది. బాహ్య వలయం, మధ్య ప్రవారం, అంతర్భాగం, బాహ్య, లోపలి కోర్‌ల గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. దీంతో పాటు శాస్త్రవేత్తలు లిథోస్పియర్ గురించి వివరిస్తూ భూమిలోపల దాదాపుగా 300కిలో మీటర్ల వరకు విస్తరించి ఉండవచ్చని అంచనా. దీని అధ్యయనం వల్ల ప్రధానమైన భూభాగాలు ఎలా ఏర్పడ్డాయో తెలుస్తుందని చెప్పుకొచ్చారు.

- భూమి లోపలి భాగాలను అధ్యయనం చేయడం వల్ల భూకంపాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడానికి కృషి చేయవచ్చని.. దీనినే భూకంప ప్రమాద అధ్యయనం అంటారని విద్యార్థులకు వివరించారు. వైబ్రేటర్ వంటి వాటిని ఎంతో అద్భుతంగా వివరించారు.



పరిశోధన ఫలితాలను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

- ఆర్టీఫియల్ ఎనర్జీని తయారు చేసే యంత్రాన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. దీని వల్ల ఎన్ని లేయర్స్ ఉన్నాయి.? వాటి మందం ఎంత ఉంటుంది? అనేది తెలుసుకుంటామని పేర్కొన్నారు. దీని ద్వారా అక్కడి భూమి పరిస్థితిని తెలపగలుగుతున్నామని చెప్పారు. భూకంపాలు వచ్చే ప్రమాదాలతో పాటు భూమి లోపల ఉండే ఖనిజాలను సైతం తెలుసుకోవచ్చని శాస్త్రవేత్తలు తృప్తి, మైసయ్య వెల్లడించారు. ఈ ప్రత్యక్ష ప్రదర్శనలు సందర్శకులకు సైద్ధాతిక భావనలను వాస్తవ ప్రపంచ అనువర్తనాలతో అనుసంధానించే అవగాహన కలిగించాయని అభిప్రాయపడ్డారు.

భూమి లోపల ఏముందో తెలుసుకున్నాం..

ఇప్పటి వరకు భూమి మీద తిరుగాడే మనకు భూమిలోపల ఏముందో తెలియదు. అది ఈ రోజు తెలుసుకున్నాను. ముఖ్యంగా భూకంపాలు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను చక్కగా వివరించారు.

– ఇష్రత్, నాగార్జున స్కూల్ ఇబ్రహీంపట్నం

సాంకేతిక ఫలితాలు అందించడమే లక్ష్యం

శాస్త్ర, సాంకేతిక ఫలితాలు ప్రజలు, విద్యార్థులకు అందజేయడమే లక్ష్యం. ఓపెన్ డేకు దాదాపుగా 3000లకు పైగా విద్యార్థులు, సందర్శకులు హాజరయ్యారు. అధునాతన శాస్త్రీయ పరిశోధన ప్రపంచం, సాధారణ ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు మధ్య అంతరాన్ని తగ్గించడానికి ఉద్దేశించి ఈ కార్యక్రమాన్ని రూపొందించాం. యువతరాన్ని పరిశోధనల వైపు మళ్లించేందుకు కృషి చేస్తున్నాం.

– డా. అజయ్‌మాంగ్లిక్, వ్యవస్థాపక దినోత్సవ కమిటీ అధ్యక్షుడు

కాంగ్రెస్ పాలనలోనే పేదల సంక్షేమం



బస్తీవాసులతో నెమలి అనిల్‌కుమార్

మల్లాపూర్: కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధితో పాటు అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నేత నెమలి అనిల్ కుమార్ అన్నారు. గతంలో మల్లాపూర్ ఎస్సీ బస్తీలో గతంలో బస్తీబాట కార్యక్రమంలో నెమలి అనిల్‌కుమార్ ఇచ్చిన మాట ప్రకారం భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేశామన్నారు. ప్రజలకు మంచి పాలన అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రధాన లక్ష్యమన్నారు. అనంతరం ఆయనను కాలనీవాసులు ఘనంగా సత్కరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మల్లాపూర్: నాచారం డివిజన్‌కు చెందిన కట్ట ఎల్లేష్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నాడు. అతడి వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే సీఎంఆర్ ఎఫ్ ద్వారా రూ.60 వేలు మంజూరు చేయించారు. శుక్రవారం సీఎఆర్‌ఎఫ్ చెక్కును నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెనోఖర్ కట్ట ఎల్లేష్ కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో ప్రమోద్, భాను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి



డీఈఓ విజయకుమారికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం జిల్లా విద్యాధికారి విజయకుమారికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి మల్లాపూర్ కార్పొరే టర్ పన్నాల దేవేందర్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ నగర్ పాఠశాల ప్రహరీ నిర్మించాలని, మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో వంట గదిని ఏర్పాటు చేయాలని కోరారు. పాత హైస్కూల్ ఖాళీ స్థలంలో అదనపు తరగతి గదులను నిర్మించాలని కోరారు.

ముమ్మరంగా సహాయక చర్యలు



సహాయక చర్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలమయమవుతున్న ప్రాంతాల్లో శుక్రవారం జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పర్యటించారు. సాయినగర్, కృష్ణారెడ్డి నగర్ కాలనీల్లో పర్యటించిన ఆమె సహాయక చర్యలను పరిశీలించారు. వరద నీరు వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సహాయక చర్యల్లో ఏఈ అభిషేక్, మాన్‌సూన్ సిబ్బంది పాల్గొన్నారు.

వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



అశోక్‌మణిపురి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

కాప్రా: వర్షాకాలంలో అశోక్‌మణిపురి కాలనీలో తరచూ ఎదురవుతున్న వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి సమస్య పరిష్కార మార్గాలపై చర్చించారు. వర్షం వస్తే వరదనీరు ఇళ్లల్లోకి చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను ఇటీవల జోనల్‌కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి నిధులు కూడా మంజూరు చేయించినట్లు తెలిపారు. వర్షాలు తగ్గిన వెంటనే పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ డీఏఈ బాలకృష్ణ, ఏఈ సూరజ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

చిన్న చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే





'సాక్షి'లో ప్రచురితమైన కథనం చిన్న చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్ : రామంతాపూర్ చిన్న చెరువు చెత్త, డ్రైనేజీ మురుగు నీటితో నిండి దోమలకు ఆవాసంగా మారిందని, చెరువు పరిసరాల్లోని పలు బస్తీలు, కాలనీలోని ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని 'సాక్షి'లో గురువారం 'అటకెక్కిన పారిశుద్ధ్యం' అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనంపై ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావుతో కలిసి చిన్న చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే చెరువులోని చెత్తను తొలగించాలని మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని జీహెచ్‌ఎంసీ, జల మండలి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల వాసులు 'సాక్షి'కి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేతలు సర్వబాబు యాదవ్, సూరం శంకర్, చాంద్ పాషా, మనీష్, సుగంధి పవన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వేణుగోపాల్ ఓ ప్రకటనలో వెల్లడించారు. సూర్య హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు న్యూ హేమా నగర్, న్యూ రాంనగర్, ఆదర్శనగర్, కుమ్మరికుంట, వెస్ట్ బాలాజీ హిల్స్, మెక్‌డల్ కాలనీ, పద్మావతి కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల వరకు ద్వారకానగర్ ఫేస్ 1,2, కేశవనగర్, గాయత్రీనగర్, ఆంజనే యనగర్, లక్ష్మీనగర్ (హుడా) కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

మల్లాపూర్ పరిధిలో..

33/11 కేవీ మల్లాపూర్ బెల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ నోమా ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు చాణిక్యపురి కాలనీ, సూర్య నగర్, గోకుల్‌నగర్; మోడీ వెంచర్స్, చండీనగర్, బాబానగర్ కాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. 33/11 కేవీ మల్లాపూర్ నోమా సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ లక్ష్మీనరసింహ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి 2.30 వరకు మెప్షవర్ హైట్స్.లక్ష్మీనరసింహ కాలనీ, మెహుల్, మేథా వెచర్స్ ఏరియాలో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నాచారంలో...

నాచారం ఇండోర్ కాకతీయ కర్షక్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ కాకతీయనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్తికేయనగర్, గాంధీనగర్, నాచారం మెయిన్ రోడ్, ఎర్రకుంట కాలనీలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: మల్లాపూర్ గ్రామ సర్వేనెంబర్ 44,45లోని ఎఫ్‌ఎఫ్‌సీకి చెందిన ఖాళీ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ మనూ చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఖాళీ స్థలంలో నెహ్రూనగర్ కాలనీ వాసుల కోసం కమ్యూనిటీ హాల్, పార్కు అభివృద్ధి చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఎస్‌ఎఫ్‌సీ అనుకుని చేపడుతున్న ప్రహరీ నిర్మాణాన్ని ఆపాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో బీఆర్ ఎస్ నేతలు ప్రవీణ్‌ముదిరాజ్, ఆకుల మహేందర్, మహేష్‌గౌడ్ తదిత రులు ఉన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి



రామంతాపూర్‌లో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్ : ప్రతి ఒక్కరూ వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి అన్నారు. శుక్రవారం రజక సేవా సంఘం ఆధ్వర్యంలో రామంతాపూర్ చిన్న చెరువు సమీపంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనపై, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మహిళలు అన్యాయాలను ధైర్యంగా ఎదిరించాలన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నేతలతో పాటు టీఆర్‌ఎస్‌నేతలు పాల్గొన్నారు.

హబ్సిగూడలో....

హబ్సిగూడలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో రజక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలకు మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై ఘనంగా నివాళులర్పించారు.



కుషాయిగూడలో..



నాచారంలో..



హబ్సిగూడలో..



మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం వద్ద..



నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలిక వసతులకు ప్రాధాన్యం

మల్కాజిగిరి: కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. శుక్రవారం ఆయన ఓల్డ్ మల్కాజిగిరి హనుమాన్ వ్యాయామశాల ప్రాంతంలో రూ.4లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల యూజీడీ పనులు పూర్తి చేశామన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఖాళీ స్థలంలో పార్కు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించామని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈలు నవీన్, వెంకటేష్, రమేష్, నర్సింహ, జైకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ బ్యాంక్‌కు ప్రతిష్టాత్మక అవార్డులు



అవార్డులతో బ్యాంక్ చైర్మన్ అశోక్ కొఠారి తదితరులు

కుషాయిగూడ: సహకార బ్యాంకింగ్ రంగంలో వినియోగదారులకు విశేష సేవలందించిన మహావీర్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులను సొంతం చేసుకుంది. దేశ వ్యాప్తంగా నిర్వహించిన 19వ ఫెడరేషన్ ఆఫ్ కో ఆపరేటివ్ బ్యాంకు (ఎఫ్‌సీబీఏ) అవార్డ్స్‌లో భాగంగా కలెక్షన్, ఆడిట్ విభాగాల్లో ప్రతిభ కనబరినందుకుగాను మహావీర్ బ్యాంకు ఈ అవార్డులను సొంతం చేసుకుందని చైర్మన్ అశోక్ కొఠారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 1500 బ్యాంకులు ఈ అవార్డు ఎంపికలో భాగస్వాములు కాగా తమకు అరుదైన అవకాశం లభించడం సంతోషకరమన్నారు. ఇది ఉద్యోగుల నిబద్ధత, కస్టమర్ల విశ్వాసంతోనే సాధ్యమైందన్నారు. సంస్థ మేనేజింగ్ డైరక్టర్, సీఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ సిబ్బంది అంకితభావంతోనే అవార్డులను సొంతం చేసుకోగలిగామన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

మేడిపల్లి: పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 11వ వార్డులో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాలనీ వాసులకు నీలం, ఆకుపచ్చని చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం 11వ వార్డులో నిర్వహించిన తడిపొడి చెత్త సేకరణ పై అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 1 నుంచి 5 రోజుల పాటు మున్సిపల్ సిబ్బంది తడి చెత్త, 2రోజులు పొడిచెత్తను సేకరిస్తారన్నారు. కార్యక్రమంలో నగర ప్రజలు భాగస్వాములై మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. 5ప్లస్ 2 చెత్త సేకరణ విధానం ద్వారా చెత్తను వేరు చేయడం,సేకరించడం అనువుగా ఉంటుందని, కార్యక్రమంలో ప్రజల స్వచ్ఛందంగా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



చెత్త బుట్టలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ప్లాస్టిక్ వద్దు.. స్టీల్ పాత్రలు ముద్దు



స్టీల్ పాత్రల్లో భోజనం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

మేడిపల్లి: ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం కార్యాలయ ఆవరణలో జరిగిన దుర్గామాత పూజా కార్యక్రమంలో భాగంగా అన్నవితరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి,నీరు వాతావణం అందించాలంటే ప్లాస్టిక్ వస్తువులను నిషేదించి స్టీల్ వస్తువులను వినియోగించాలన్నారు. ఇందులో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థ సిబ్బంది స్టీల్ పాత్రల్లో భోజనాలు చేసి ప్లాస్టిక్ రహిత సమాజం ,జనహితం కోసం పాటు పడుతామన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శోభాశకర్, డిప్యూటి ఇంజనీర్ సాయినాథ్ గౌడ్, మేనేజర్ క్రాంతికుమార్, రెవెన్యూ అధికారి కిషోర్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ్‌నగర్‌లో కార్పొరేటర్ పర్యటన

అల్వాల్: అల్వాల్ డివిజన్ ఆదర్శ్‌నగర్ రైల్వే లైన్ నుంచి ఆర్‌సీసీ పైపుల తొలగింపు పనులను శుక్రవారం కార్పొరేటర్ చింతల శాంతిశ్రీనివాస్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో పైపులు భారీ నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్నందున ఇళ్లు మునిగిపోతున్నాయని, సమస్యను పరిష్కరించాలని ఆమె ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కోరారు. కార్యక్రమంలో ఏఈ వరుణ్, రామారావు, యాదగిరి, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



ఆదర్శ్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శాంతి

ఐలమ్మ ఆశయసాధనకు కృషి చేయాలి



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత

ఉప్పల్: చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఉప్పల్ రాఘవేంద్ర కాలనీ నాలా వద్ద వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని, స్థానిక కార్పొరేటర్ బన్నాలగ గీత ప్రవీణ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోరాట పటిమ గలిగిన మహిళా నాయకురాలి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో సమాజంలో, ముఖ్యంగా యువతలో చైతన్యం వస్తుందన్నారు.కార్పొరేటర్ మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో అనేక మంది రజక వృత్తి దారులు ఉన్నారని వారిని సైతం రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, స్థానికులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లిలో 'స్వచ్ఛ హి సేవా'



సాక్షి, సిటీబ్యూరో: రైల్వే స్టేషన్లలో ఆహారభద్రత, ఫుడ్‌స్టాల్స్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యాపారులకు తెలియజేసేందుకు దక్షిణ మధ్య రైల్వే శాఖ ఆధ్వర్యంలో 'స్వచ్ఛ హి సేవా' నిర్వహిస్తున్నారు. ఈమేరకు శుక్రవారం చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో దక్షిణమధ్య రైల్వేశాఖ పీసీఎండీ డాక్టర్ నిర్మలా రాజారామ్ అధ్యక్షతన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. స్టేషన్‌లోని ఫుడ్ స్టాల్స్‌ను తనిఖీ చేయడంతో పాటు పలువురు ప్రయాణికులతో మాట్లాడి ఆహార పదార్థాల నాణ్యత, శుభ్రతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం నిర్మలతో పాటు సికింద్రాబాద్ డివిజన్ సీఎంఎస్ డాక్టర్ కె.నారాయణ స్వామి, సికింద్రాబాద్ ఏహెచ్ఓ హరికృష్ణ, సికింద్రాబాద్, నాందేడ్, హైదరాబాద్ డివిజన్ ఎఫ్‌ఎస్ఓ జి.వెంకట హనుమంతరావు ఆహార భద్రత, ఫుడ్ స్టాల్స్‌ను పరిశుభ్రంగా ఉంచేందుకు తీసుకోవాల్సిన చర్యలను వ్యాపారులకు వివరించారు.

నాలాల్లో పూడికతీతకు స్పెషల్ డ్రైవ్

మల్కాజిగిరి: నాలాల్లో పూడికతీతకు స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఈఈ లక్ష్మణ్‌తో కలిసి పీవీఎన్ కాలనీ, సత్తిరెడ్డినగర్, సత్యరాఘవేంద్ర కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏటా రూ. లక్షలు ఖర్చు చేస్తున్నా నాలాల్లో పూడిక తీత పనులు పూర్తి కావడం లేదన్నారు. ముఖ్యంగా బాక్స్ డ్రైన్‌లో పూడిక తొలగించకపోవడంతో చిన్నపాటి వర్షానికి కాలనీలు ముంపునకు గురికావాల్సి వస్తున్నదన్నారు. హైడ్రా వచ్చిన తర్వాత కూడా పరిస్థితులు మారలేదన్నారు. జీహెచ్‌ఎంసీ, హైడా అధికారులు సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవ డం సమస్యగా మారిందన్నారు. కార్యక్రమంలో డీఈఈ లౌక్య, ఏఈ సత్యలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL. I JUNIOR CIVIL JUDGE,
MALKAJGIRI COURTS COMPLEX, MEDCHAL-
MALKAJGIRI DISTRICT, AT KUSHAIGUDA
I.A.No. 3026 OF 2019.
IN
O.S.No. 256 OF 2017.

Between
Mr.R.Venkat Reddy, Hyderabad
...Petitioner/Plaintiff
And
Mr. P.Raju and two others.
...Respondents/Defendants

To,
Mr.Kalva Prathap Reddy, S/o Kalva Raja Gopal Reddy, R/o Kalva Srirampur, Taluka PeddaPalli, Karimnagar Post.
...Respondent/Defendant No 2

Whereas the above IA No 3026 of 2019 in OS No 256 of 2017 is filed for setting side the order of dismissal in the above suit against the respondent / defendant No 1 to 3 and the same is posted to 14.10.2025 for your appearance. Therefore you are hereby advised to appear on the said date i.e., 14th October 2025 at 10.30 am before the said Honble Court, and in the event of failure of your appearance on the said day, the matter will be dealt with and decided in your absence.

(BY ORDER OF THE HONBLE COURT)
S BALACHANDER - Advocate, Moula-ali.
Hyderabad - 40. Ph :- 98661 65456